News Update
October 2026

abhaya FOUNDATION

an assurance for no fear...



www.abhayafoundation.org

abhaya FOUNDATION

an assurance for no fear...

About abhaya News Update:

abhaya touches the heart of every one's life through its social work. We are committed to support and empower the most deserving communities in the country. abhaya team upholds its noble activities every month through this news letter. abhaya SoulDears (Volunteers) work tirelessly with abhaya's project work related data, updates, reports, photos, feedbacks, quotes, donations, etc., to design and update every news. The "abhaya News Update" reaches about 25,000 abhaya donors, well wishers, supporters, corporate, NGOs and others across the globe in the first week of every month by email and further posted on FB, WhatsApp, abhaya web links, Blog and Twitter, reaching another 25,000 people. This task of sharing our experiences with people has been going on since 2006. We aim to make people aware of our tremendous effort at abhaya for the betterment of human lives and we need your kind consideration, care and support. Your association with abhaya and feedback would help us transform lives and help people reach their full potential.

please share this newsletter within your community. With your support, we can create significant and long-term change in the social work for people who rely on it.

Editorial Team

Balachandra, Founder

Dr K Sailatha (Content/Editing)

A Rajasekhar Reddy (Special design support)

G Srinivasulu (Designing & Publishing)



PARTICULARS **PAGE**

abhaya@20	3
abhaya Super Cops	4
abhaya Hunt the Winter - 2026	17
CSR Update - Telanagana	19
NGO Update - Tamil Nadu	24
NGO Update - Andhra Pradesh	25
NGO Update - Karnataka	26
Educare Update	28
ask - abhaya Samskara Kedram	32
abhaya Bhavita	33
Bharat Darshan	36
Enlightenment	38
abhaya SoulDears	40
Bank Details	44

You made abhaya. Now, let's celebrate together - abhaya@20



We still remember the day we established abhaya two decades ago with just Rs. 10,000 in savings and a craving to serve.

Today, by God's grace and YOUR love, that small dream has become a nationwide movement.

This journey is not ours. It is YOURS.

Every meal we served, every child we educated, every life we transformed from Darkness to Light - it carries your signature.

As we complete 20 Years, we don't want to celebrate on a stage. We want to celebrate in your presence, with your blessings.

We humbly invite you to our heart's celebration:

abhaya @ 20 - Vimshatyabdi Utsavam
20 Years of Gratitude - Desperation to Devotion

Your presence is not just an invitation, it is our strength. Your empathy is our biggest award.

Many eminent personalities, well-wishers, and abhaya SoulMates from five South Indian States are joining us to make this day memorable.

We will be waiting for you. We will be incomplete without you.

With endless love, gratitude and prayers,

With Love & Life,
Team abhaya

Beyond Training...Building Guardians

The abhaya Super Cops Transformation Journey

One month of intense learning, extraordinary inspiration, and a Navaratri we will cherish for a lifetime.

We came here to prepare for a uniform.. But, we are discovering the strength to transform our lives.

The Classroom: Sharpening Minds, Strengthening Dreams



This month has been nothing short of intense, enriching, and transformative. Under the direct care of Swamy Balachandra and the guidance of an exceptional team of educators, learning has become an experience we eagerly look forward to every day.

Shravan Ponnala Sir made Economics engaging and thought-provoking. Jyothi Madam brought Indian Polity and the Constitution to life. VMR Sir challenged us with Arithmetic and Logical Reasoning, while Shravan Sir made Geography fascinating. History, General Knowledge by Madhu sir, and every subject have been taught with remarkable clarity, creativity, and commitment.

As we enter the final 40 days of preparation, our determination has grown stronger. Daily Tests, mock tests and grand tests keep us aligned with our schedule and help us assess our progress.

And here is something you might find hard to believe: even when the world is asleep at midnight or in the early hours of dawn, our minds are at work, sharpening themselves for the challenges ahead.

Every lesson, every test, and every correction brings us one step closer to our goal.

Beyond Books: Training for the Challenges Ahead



Physical training has introduced us to a completely different world. Rigorous exercises, running, games, shot put, and long jump are pushing us beyond the limits we once believed we had.

Many of these activities are experiences we had never encountered before. They are demanding, sometimes exhausting, and often challenging. Yet, whenever our bodies feel tired, we remind ourselves of the dream that brought us here.

We practise to the best of our ability, learning that progress does not always come from being naturally strong. Sometimes, it comes from refusing to give up.

Inspiration Walks Through Our Doors



Some lessons are learnt in classrooms. Others arrive through the lives of people who walk into ours.

The programme "The Future Is with Women" brought together nearly 120 women who had received free vocational training through abhaya on the eve of Gandhi Jayanthi on 2nd Oct 2026. Watching women from backgrounds similar to ours stand on their own feet, pursue livelihoods, and move towards independence filled us with immense happiness.

Their journeys helped us see our own future differently.

If they could transform their lives through opportunity, guidance, and perseverance, so could we. And one day, we hope to become examples of that transformation for others.

The gathering was further enriched by the presence of NSPIRA representatives, Sanjeeva, YouTuber Talwar Thatha, and several distinguished guests who took time out of their demanding schedules to visit and interact with us.



We also had an opportunity to see and listen to Sri B. Shivadhara Reddy, IPS (Retd.), Security Adviser to the Telangana Government and former DGP; Sri E. Damodar, IPS (Retd.); CS Rashida H Adenwal; Sri Bhaskara Gupta, Educationist, Sri Venkat Chengavalli, Founder CEO of 108; Sri Nagamallu, ACP, NICE Founder Purna Chandra Rao, JP from Jiddu Krishna Murthy Foundation, and Telangana BJP Treasurer Sri Devaki Vasudeva Rao along with other well-wishers.











Their words offered us more than encouragement. They shared life lessons, values, perspectives, and the wisdom that comes from years of public service.



We also had the opportunity to meet children pursuing higher education with the support of abhaya. Seeing them grow, learn, and work towards meaningful futures filled us with pride and hope.

"We realised that we are part of something much larger than our own individual aspirations: a community where one person's progress inspires another, and where opportunity becomes a bridge to a better life."



Our heartfelt gratitude to Swamy Balachandra for bringing such an inspiring people into our lives and creating opportunities for us to learn from them.

A Divine Excursion: An Experience Beyond Words

Understanding that sustained preparation also needs moments of renewal, our Swamiji thoughtfully arranged a divine excursion to the Statue of Equality at Muchintal, the magnificent tribute to Sri Ramanujacharya.

With the blessings of Sri Tridandi Chinna Jeeyar Swamiji, and with buses arranged through Gurunanak Institutions, this memorable visit became possible through considerable effort, planning, and expense.

For many of us, it was our first experience of such a spiritual excursion.

The magnificent statue, the artistic grandeur, the 108 Divya Desams, the devotional atmosphere, and the opportunity to listen to the spiritual insights shared there left us spellbound. We participated in Bhajan, interacted with the Swamijis, received their blessings, and captured a precious group photograph with Guruji.

The beauty of the surroundings was unforgettable, but the love behind the experience touched us even more deeply.

Someone had thought about our need to pause, refresh ourselves, experience something beautiful, and return to our preparation with renewed energy.

We could hardly find words to express our gratitude. Sometimes, the greatest gift is not the destination we visit, but the love with which someone takes us there. Thank you, Swamiji, for giving us an experience that will remain in our hearts for a lifetime.



Everyday Living: Learning the Dignity of Small Things



Transformation is not confined to books, examinations, or training grounds. It is reflected in the way we live, work, share, and care for one another.

We are sincerely following the daily discipline laid down for us and have gradually learnt to participate in Karma Yoga without hesitation.

We prepared dry-fruit laddus and under the guidance of Jyothi akka helped in preparation of fresh amla pickle using gooseberries harvested from the trees within the abhaya premises. Washed and prepared with care, the gooseberries were combined with natural ingredients such as oil, sesame seeds, fenugreek, garlic, green chillies, asafoetida, salt, and lemon juice.



The taste was wonderful, but the experience was even more meaningful. We also developed a deeper appreciation for Lakshmi Avva and Narasamma Avva, whose patience, affection, and dedication make our daily meals so much more than food.

Whenever we did not eat properly, their hearts would ache. They would wonder whether something had gone wrong with the cooking or whether we had disliked the food.

That simple concern taught us an important lesson: behind every meal lies someone's labour, love, and expectation that we will be nourished.

We realised that wasting food or disregarding the effort behind it could hurt those who cared for us. We resolved to be more mindful, grateful, and responsible.



Even Swamiji surprised us by preparing bhel puri for us himself! We discovered yet another dimension of his personality and his remarkable ability to connect with us through the simplest acts of love.

We are learning that discipline is not merely about following rules. It is also about respecting people, valuing resources, and recognising the love hidden in everyday acts of service.



Navaratri: Nine Nights That Changed the Way We Celebrate



For many of us, festivals had always meant new clothes, special dishes, games, cinemas, and moments of celebration with family.

This Navaratri opened an entirely new window into the spiritual and cultural significance of our traditions.

We learnt that every day has its own meaning, every form of the Divine Mother carries a message, and every ritual can become an opportunity for reflection and inner growth. The beautifully made Police Durga backdrop and adorned Goddess, the nine forms of Devi, and the stories and significance behind each day filled us with wonder.

Each team took the lead in conducting pooja, bhajans, and archana under the guidance of Swamiji. We also learnt about inspiring stories of Super Cop each day, discovering the real-life stories and values that gave meaning to our team identities. Every day included a focused activity connected with the spirit of Navaratri.The celebrations brought together devotion, teamwork, creativity, and self-discovery.

The Night of Kalaratri: An Experience We Will Never Forget



Among the nine nights, the experience of Kalaratri remains especially vivid in our memories. As the pooja began, the weather suddenly changed. Heavy rain, fierce winds, thunder, and lightning surrounded us. The atmosphere was intense, and we felt a deep sense of awe.

When the pooja concluded, the weather had cleared. For many of us, that night became a deeply personal spiritual experience and strengthened our faith in the Divine.



Every day brought moments that moved us, surprised us, and invited us to look within. The devotional singing, melodious bhajans, archana, spontaneous poems, songs, verses, by swamiji drew us into the celebrations wholeheartedly.





Swamiji ensured that photographs and videos captured the special moments and were shared, sometimes late into the night, so that these memories could be preserved. Those who missed the celebrations on the ANN WhatsApp channel can revisit them and experience the joy through those memories.

What touched us most was the sincerity behind every effort. We often find ourselves wondering how one person can bring together so much compassion in the heart, kindness in speech, skill in action,love in the form and creativity in thought.



Watching Swamiji, we are reminded that true leadership is not only about showing people the way. It is about creating an environment in which they can grow into their best selves.

We remain grateful to the Divine for giving us the opportunity to learn and grow in such nurturing hands.

When Tradition Becomes Transformation

The celebrations were filled with meaningful and innovative experiences.





On Mahagauri day, unmarried women received tambula from married women, symbolising blessings and good wishes. We wrote down habits and thoughts we wished to leave behind and offered those written slips to the sacred fire as a symbolic act of letting go and beginning anew. These activities encouraged us to reflect on ourselves, recognise what needed to change, and consciously move towards a better version of who we are.

We celebrated Bathukamma with joy and participated in dances that brought out our enthusiasm and team spirit.

We also worshipped the tools through which we learn, work, protect, and serve: pens, books, vehicles, sewing machines, cooking equipment, and beautician kits.

For us, this was a beautiful reminder that every honest skill, every instrument of service, and every profession can become sacred when used with responsibility and compassion. Came to the true significance of aayusha poja.

A pen can educate. A book can empower. A uniform can protect. A sewing machine can create livelihood. A cooking vessel can nourish. Every tool acquires meaning through the hands and heart of the person who uses it to serve the country.

The Gift of a Saree: More Than Festive Clothing

Many of us had never owned or worn an expensive festive saree. So when we learnt that founder approached in person to Kalamandir, arrangements were being made through Kalamandir to gift us beautiful sarees for the celebrations, our excitement knew no bounds.

Each team received sarees in carefully chosen colours and designs. The thoughtfulness did not end there.

The women learning tailoring were encouraged to stitch the blouses, borders, and falls, making the gift even more special by connecting it with their newly acquired skills. It was a beautiful combination of generosity, dignity, empowerment, and practical learning.



Our heartfelt gratitude to Swamiji, Kalamandir, Sri KV Ramakrishna, Sri Bharadwaj, Sri Prasad, and everyone who contributed to this thoughtful gesture. Sarees and related gifts worth approximately ₹2.25 lakh were provided for us.

The moment we saw one another dressed in our beautiful sarees, our happiness was beyond words. What moved us most was the way Swamiji looked at us with affection and pride, seeing the Divine Mother in each of us. That feeling is difficult to describe, but impossible to forget.



Warmth Before Winter: Care That Thinks Ahead

Even before the winter season fully sets in, we became the first beneficiaries of warm blankets distributed as part of the Hunt the Winter initiative.

The forest environment where we live is becoming particularly cold, making the gesture especially meaningful.

Once again, we felt cared for not merely in the present, but with thoughtful attention to what lies ahead.

To be treated with the affection and concern one would offer a mother is a rare blessing. We are deeply grateful for this warmth, both literal and emotional.

From Innocence to Awareness, From Dependence to Confidence

As the nine days came to a close, we received certificates recognising our observance of the Navaratri discipline and participation in the celebrations.

Even this small detail reflected the care with which every aspect of our journey had been planned.

The festivities concluded with a devotional farewell to Goddess Durga and the immersion ceremony, offered with reverence and prayers for Her return during the coming year..
As we look back, we realise that we have received much more than training.

We are learning discipline through our daily routine, courage through physical training, clarity through education, humility through service, gratitude through everyday experiences, and faith through devotion.

We entered with our own uncertainties, limitations, and dreams. We are gradually developing greater awareness, maturity, confidence, and a sense of



We still have miles to go. The examinations ahead will demand our fullest effort, and the physical challenges will continue to test us. But we now carry something more than ambition: we carry the inspiration of the people we have met, the values we have experienced, and the love that surrounds us.



Our Promise for the Next 40 Days

The next 40 days are our period of Deeksha — a commitment to focused preparation, disciplined living, and unwavering effort.



We will continue to attempt our weekly tests and grand tests according to schedule. We will keep pushing ourselves physically and mentally, learning from our mistakes and improving with every passing day.



We know that the path ahead is not easy. But we also know that we are not walking it alone.

To every teacher who sharpens our minds, every trainer who strengthens our bodies, every elder who nurtures us, every guest who inspires us, and every well-wisher who believes in our potential - thank you.

Above all, our heartfelt gratitude to Balachandra Guruji and the entire abhaya family for creating an environment where women are not merely prepared for opportunities, but nurtured to become capable, confident, compassionate, and purposeful individuals.

We came here hoping to change our futures. We are discovering that the journey is changing us from within.

And perhaps that is the greatest gift of all. With gratitude, faith, and determination, - **abhaya Super Cops.**



I See 100 Future Police Officers at abhaya Home" - Shri Shivadhara Reddy, IPS (Retd.)

Visit of Former DGP & Security Advisor to Govt. of Telangana to abhaya Super Cops on 8th Oct 2026

We were excited to have Shri B. Shivadhara Reddy Garu, IPS (Retd.), Security Advisor to the Govt. of Telangana & Former DGP, at abhaya Home of Happiness.

Despite his busy schedule, he kindly took his valuable time to interact and add immense value to the 100 Young Women Aspirants of abhaya Super Cops who are undergoing Free Residential Coaching for Police Constable / SI Jobs.



Key Highlights of His Visit:

- ★ He lauded the efforts of Swamy Balachandra in making abhaya a Centre of Excellence and for offering selfless service to society for two decades.
- ★ He highly praised the collective efforts of abhaya, VMR Logics and Regal Rexnord for providing the best facilities and coaching for rural young women.
- ★ He interacted personally with the trainees and inspired them to become GOOD Police Officers in the days to come.
- ★ He advised them to stay away from distractions like excessive phone usage, social media, and family issues, and to stay 100% focused on coaching and preparation.
- ★ He advised them to have faith in the system and never believe in rumours.
- ★ He said, becoming a Police Officer is not about glamour, but about responsibility towards society.
- ★ - In his inspiring words, he said - "I am seeing 100 Police Officers in the making at abhaya Home."
- ★ He also appreciated Sri Jagadeeshwar, CI, for volunteering and standing by this noble cause.

We express our heartfelt gratitude to Shri Shivadhara Reddy Garu for his encouraging words, blessings and guidance which will remain etched in the hearts of our aspirants. **- Team abhaya**

ఈనాడు
epaper.eenadu.net

అధ్యక్షుడు ఏంతంగా రాజకీయాలలోగాడి నియామిక పత్రం అందించారు.

పోలీసు కొలువు.. ప్రణాళికతో సులువు

ఇబ్రహీంపట్నంలో ఉచిత శిక్షణకు స్పందన

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే:



అభ్యర్థులతో విశ్రాంత డీజీపీ శివధర్‌రెడ్డి, అభయ ఫౌండేషన్ ఛైర్మన్ బాలచందర్

ప్రభుత్వ ఉద్యోగం సాధించడం ఆషామాషీ విషయం కాదు. లక్ష్యంపై గురి పెట్టి.. సమయాన్ని ఏమాత్రం వృథా చేయకుండా కష్టపడి చదవాలి. ప్రణాళికాబద్ధంగా సిద్ధం కావాలి. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పోలీసు ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో ఇబ్రహీంపట్నంలోని తట్టిఖాన వద్ద అభయ ఫౌండేషన్ ఛైర్మన్ బాలచందర్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ అందిస్తున్నారు. నిష్ణాతులైన అధ్యాపకులతో పాటు సీఐ జగదీశ్వర్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 33 జిల్లాలకు చెందిన వంద మంది యువతులను ఎంపిక చేశారు. వీరికి వంద రోజుల పాటు అన్ని వసతులు కల్పించి శిక్షణ ఇస్తున్నారు. ఇటీవల శిక్షణకు విశ్రాంత డీజీపీ శివధర్‌రెడ్డి హాజరై.. అభ్యర్థినులకు దిశానిర్దేశం చేశారు.

ఉద్యోగం సాధిస్తా -వళ్ల, మల్కాజ్‌గిరి జిల్లా



బీఎస్సీ పూర్తి చేశాను. పోలీసు ఉద్యోగం సాధించాలన్న పట్టుదలతో ఇక్కడ శిక్షణ తీసుకుంటున్నాను. వంద రోజుల శిక్షణ తర్వాత అర్హత సాధించిన వారికి మరో రెండు నెలల పాటు మెయిన్స్‌లో కోచింగ్ ఇస్తారు. నిపుణులైన అధ్యాపకులు శిక్షణ ఇవ్వడంతో పాటు పోలీసు అధికారులు సహకరిస్తున్నారు. పరీక్షలో ఎలా నెగ్గాలో మెలకువలు నేర్పుతున్నారు. ఎలాగైనా ఉద్యోగం సాధిస్తానన్న నమ్మకం ఉంది.

అదనపు దారుఢ్యానికే తర్ఫీదు -రజిత, నాగర్‌కర్నూల్



డిగ్రీ పూర్తి చేశాను. ఉచిత శిక్షణ బాగుంది. అన్ని వసతులున్నాయి. వేకువజామున 4 గంటలకే దినచర్య ప్రారంభమవుతోంది. రాత్రి 12 గంటల వరకు శిక్షణ ఇస్తున్నారు. శారీరక దారుఢ్యం కోసం ప్రత్యేకంగా తర్ఫీదు ఇస్తున్నారు. వారం రోజుల క్రితం విశ్రాంత డీజీపీ శివధర్‌రెడ్డి, ఇతర పోలీసు అధికారులు వచ్చి.. విలువైన సూచనలు ఇచ్చారు. కష్టపడి చదివి.. ఉద్యోగం సాధిస్తాను.

బృందాలుగా సిద్ధం -రాణి, నల్గొండ



పోలీసు ఉద్యోగం ఎలాగైనా సాధించాలనే లక్ష్యంతో ఇక్కడ శిక్షణ తీసుకుంటున్నాను. రోజుకు ఆరు గంటలు తరగతులు, మరో ఆరు గంటలు ఫిజికల్ శిక్షణ ఇస్తున్నారు. సమయపాలన నేర్పుతున్నారు. బృందాలుగా ఏర్పడి పరీక్షలకు సిద్ధమవుతున్నాం. ఉద్యోగం సాధించడమే కాకుండా బాధ్యతాయుత పౌరులుగా... సమాజానికి నిజమైన సంరక్షకులుగా తీర్చిదిద్దుతున్నారు.

అభ్యర్థులకు ఆత్మవిశ్వాసం అవసరం -జగదీశ్వర్, సీఐ



సరైన ప్రణాళిక, ఉద్యోగం సాధిస్తానన్న ఆత్మవిశ్వాసంతో పోలీసు కొలువు సాధించవచ్చు. గతంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఎంపికైన అభయ ఫౌండేషన్ ద్వారా ఉచిత శిక్షణ ఇవ్వడంతో దాదాపు 1200 పోలీసు ఉద్యోగాలు సాధించారు. ఇప్పుడు అభయ ఫౌండేషన్ ద్వారా 33 జిల్లాల నుంచి వంద మంది యువతులను ఎంపిక చేసి శిక్షణ ఇస్తున్నాం.

పోలీస్ కావడం అంటే గ్లామర్ కాదు

- సమాజం పట్ల బాధ్యత
- మాజీ డీజీపీ శివధర్‌రెడ్డి

Sakshi

ఇబ్రహీంపట్నం: పోలీస్ కావడం అంటే గ్లామర్ కాదు.. సమాజం పట్ల బాధ్యత అని మాజీ డీజీపీ వి.శివధర్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వంద మంది యువతులు పోలీసు ఉద్యోగాల కోసం ఇబ్రహీంపట్నం సమీపంలోని తట్టిఖానాలో గల అభయ హోమ్‌లో (ఫౌండేషన్) శిక్షణను పొందుతున్నారు. గురువారం ఆయన శిక్షణ కేంద్రాన్ని సందర్శించి ముఖాముఖిగా వారితో మాట్లాడి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. శిక్షణ పొందుతున్న వారంతా రాబోయే రోజుల్లో పోలీస్ అధికారులుగా ఎదగాలని ఆకాంక్షించారు. మొబైల్ ఫోన్ అతిగా వాడొద్దని, దృష్టి మళ్లించే సోషల్ మీడియా దూరంగా ఉండాలని, కుటుంబ సమస్యలు పక్కకు పెట్టి పూర్తిగా శిక్షణపైనే దృష్టిసారించాలని



మాట్లాడుతున్న మాజీ డీజీపీ శివధర్‌రెడ్డి

తెలిపారు. లక్ష్యంతో ముందుకెళ్తే విజయం సాధించడం సులభం అన్నారు. వ్యవస్థపై నమ్మకం ఉంచాలని, చుకార్లను నమ్మొద్దని సూచించారు. ఉచిత వసతి, భోజన సౌకర్యాలతో శిక్షణ ఇస్తున్న అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బాలచంద్ర, శిక్షకులు సీఐ జగదీశ్వర్‌ను ఆయన అభినందించారు. కార్యక్రమంలో ఏసీపీ కేపీపీ రాజు, గాయకులు ఎ.నాగమల్లు, సీఐ జగదీశ్వర్ పాల్గొన్నారు.


ప్రతి విద్యార్థి విధిగా పుస్తక పఠనం అలవరుచుకోవాలి

- తెలంగాణ భద్రతా సలహాదారు, మాజీ డీజీపీ శివధర్ రెడ్డి
- గురుకులంలో జరుగుతున్న పోలీస్ శిక్షణ శిబిరంలో బాల చందర్‌తో కలిసి పాల్గొన్న మాజీ డీజీపి



మన తెలంగాణ /ఇబ్రహీంపట్నం: ప్రతి విద్యార్థి పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని తెలంగాణ భద్రత సలహాదారులు, మాజీ డిజిపి శివధర్ రెడ్డి అన్నారు. గురువారం ఇబ్రహీంపట్నం సమీపంలోని తట్టికానలో అభయ వ్యాలీ హోమ్స్ ప్రాంగణంలో జరుగుతున్న పోలీసు కానిస్టేబుల్, ఎస్ఐ రాత పరీక్షల కోసం గురుకుల శిక్షణ పొందుతున్న 100 మంది యువతుల ముఖాముఖి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బాలచంద్ర స్వామి, శిక్షణ పర్యవేక్షిస్తున్న పోలీసు అధికారి జగదీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ డీజీపి శివధర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఎంచుకున్న ఏ రంగంలోనైనా అద్భుతంగా రాణించాలంటే ఇప్పట్నుంచే అత్యంత క్రమశిక్షణ, సమయ పాలన అలవర్చుకోవాలని సూచించారు. ఖాకీ యూనిఫాం వేసుకుని పోలీసు అళువలో చేరి ప్రజలకు సేవ చేయాలనుకుంటున్న శిక్షణార్థులకు రాష్ట్ర సలహాదారు పలు సూచనలు, సలహాలు అందించారు. విద్యార్థులు భవిష్యత్తులో ఎంచుకున్న ఏ రంగంలోనైనా అద్భుతంగా రాణించాలంటే ఇప్పట్నుంచే అత్యంత క్రమశిక్షణ, సమయ పాలన అలవర్చుకోవడంతో రోజులో కనీసం పది నిమిషాలైన పుస్తక పఠనం చేయాలని ఉద్బోధించారు. విద్యార్థులు భవిష్యత్తులో ఎంచుకున్న ఏ రంగంలోనైనా అద్భుతంగా రాణించాలంటే ఇప్పట్నుంచే అత్యంత క్రమశిక్షణ, సమయ పాలన పాటించాలని కోరారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా... పోలీసులు ఉన్నారన్న విశ్వాసంతో ఉంటారని ప్రస్తావించారు. అలాంటి బాధ్యతాయుతమైన పోలీసు అవ్వాలంటే క్రమ శిక్షణ, కఠోర శ్రమ, అత్యంత ఓపిక, సహనం కూడా అవసరమని స్పష్టం చేశారు. ఆత్మస్థైర్యంతో కష్టపడి చదివి శిక్షణ పొందుతున్న ప్రతి ఒక్కరూ కూడా ఎస్ఐలు, కానిస్టేబుళ్లుగా ఎంపికైతే మీ కుటుంబం సంతోషం పడుతుందని, అదే సమయంలో మీ గ్రామంలో మీకొక గౌరవం లభిస్తుందని చెప్పారు. . అంజపల్లి నాగమల్లు తన పాటలతో ఉర్రూతలూగించారు. రాష్ట్రం నలుమూలల నుంచి శిక్షణ కోసం వచ్చిన ప్రతి పేదింటి అరవిద్ర కష్టపడి చదవి ఖాకీ యూనిఫాం ధరించి సాటి మహిళలకు అండగా నిలబడాలంటూ తన గేయాల్లో సందేశం ఇచ్చారు.పోలీస్ శిక్షణ కార్యక్రమంకు సీఐ జగదీష్ ఎంపిక చేయడం శివధర్ రెడ్డి అభినందించారు. అయన గతంలో అనేక మందిని తన శిక్షణ ద్వారా ఎంతో మందిని ఎస్ ఐ లుగా కానిస్టేబుల్ గా అయ్యారని అయనను నిర్దేశించి కొనియాడారు.





It was my pleasure to meet the aspirants super cops. The energy in the room was very infectious and I am sure that they will all do well for themselves, their families, the nation and above all Abhaya Foundation. Bala your contribution in instilling the values and discipline in these young girls cannot be expressed in words. May the universe give you the strength to carry on the good work.
- **CS Rashida H Adenwala, Founder, r&a Associates, Hyderabad**

I was deeply inspired by your vision and mission of abhaya in empowering and promoting education in Telangana by uplifting the needy and destitute. You understand that education changes everything. Your aim is focused on students, educators, and society by providing infrastructure, necessities, and support. You are encouraging the underprivileged mentally, physically, and spiritually to make them good citizens.

I really appreciate you for giving life transformation programs to the students. The transformation is not only about getting jobs but also about transforming themselves and transforming society. As everyone knows, society won't change and will remain unchanged and nobody can change it; that is what the majority think. Whereas you are not expecting anything from anyone, you believe that even if a few can transform themselves, they can transform society. A little hope in someone or something can bring change.



The power of hope is still alive. You know that even if you are doing the right thing for society, nobody may recognize or remember you. We may come across both expected and unexpected things in our lives. By continuing your mission and vision, I really take my hat off to you, Swamiji. - **Ch Laxman, President, ELTA, Rangareddy.**

Heartfelt Thanks to ETV Crew



Mere Thanks is not enough to convey our gratitude!

We, 100 aspirants for Telangana Police Jobs undergoing 6 Months Free Residential Training at abhaya Home of Happiness, express our deepest and most sincere thanks to you.

Your team did not just cover a news story you showcased the struggle, sacrifice and dream of rural youth to wear Khaki and serve the Nation with honesty.

Your valuable coverage has given immense hope and confidence not only to us but to thousands of youth across Telangana who aspire to become Police Officers.

On behalf of all the aspirants, volunteers and the abhaya FOUNDATION family, we salute ETV for always standing as a true pillar of support for social cause and nation building. Thank you once again. - **abhaya Super Cops**

https://youtu.be/j89ckOOddpM?si=FIljjE7PctZvTOS2



Heartfelt Gratitude is too small a word...

Our deepest gratitude to Dr. K. Sai Latha Garu, MBBS, MS, DNB (OBGY), Board Member, abhaya Foundation.

Despite being a mother of a little daughter and travelling a long distance all alone, she spared 2 precious days at abhaya Home of Happiness and served our Super Cops, Educare Team & Sr. Residents with so much love and compassion. She along with her darling daughter added colour to ongoing Navaratri Celebrations.

Her empathy, her commitment and her selfless service to the cause of abhaya is truly an inspiration for all of us.

Service with a Mother's Heart - That is Dr. Sai Latha. Thank you, Doctor, for being abhaya's strength. - **Team abhaya**

చాలా చాలా సంతోషంగా ఉంది అన్నా, ఇక్కడికి రావాలన్న నా చిన్న కోరికని స్వామి ఇలా నెరవేరుస్తారని కలలో కూడా అనుకోలేదు. ఈరోజు మనసు ఎంతో ఆనందంగా, తృప్తిగా ఉంది. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చినందుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు అన్నా. ఇదంతా స్వామి దయే. నేను విషయాన్ని సరిగ్గా చెప్పగలుగుతున్నానో లేదో తెలియడం లేదు. చాలా బాగుంది అన్నా! భవిష్యత్తు మహిళా పోలీసులందరికీ పెద్ద సెల్యూట్! -

Saraswathy, ASI, Guntur, AP









ఆనంద నిలయంలో వేంకటేశుని దర్శించినట్లుంది!

తెలంగాణ సంస్కృతికి నిజ వారసులు
మారు మూల గ్రామాల యువతులు
మారి పోవాలన్న లక్ష్యంతో చేరినవాళ్ళు
ఆనంద నిలయమభయ మిచ్చింది

ఖాకీ కొలువు కోసం దీక్ష బూని వచ్చినారు
ఖాళీ చేతులతో ఉచిత శిక్షణకు ఎన్నికయ్యారు
ఆరు నెలలు అభయ ఆశ్రయం పొందనున్నారు
ఆరుబయట తిరగనే లేదు ఒక్క రోజు కూడా

45 రోజుల తరవాత అందరు బయట తిరిగారు
శ్రీ జీయర్ స్వామి వారికి విన్నవించినాము
సమతా మూర్తి స్ఫూర్తి కేంద్రము స్వాగతించింది
క్షేత్రం అందరినీ అన్ని మరచిపోయేతట్లు చేసింది

మోహిని మహేష్ ఫణి సాయమెంతో చేసినారు
మొదటి నుండి అతివల స్థైర్యం పెరిగేలా చేశారు
మామూలుగా లేదు స్వామి వారి సంకల్పం
మదిని దోచింది సమతా స్ఫూర్తి దివ్య దర్శనం

స్వామి వారి లఘు చిత్రంతో ఆశ్చర్యం పొందారు
దివ్య దేశ సందర్శనంతో శాంతినేంతో పొందారు
స్వర్ణ మూర్తిని చూసి తమను తాము మరచారు
సమున్నత రామానుజ మూర్తి సంభ్రమం అయ్యారు

దైవ నామ స్మరణం...దివ్య కథా శ్రవణం
నిర్వాహకుల సఖ్యం... గురువుల పాదసేవ
ఆచార్య నమస్కారం, సామూహిక కీర్తనం
అర్చనాది సేవలు, అందరిని దాసులుగా చేశాయి

శ్రీ దేవనాథ స్వామి వారి తిరునక్షత్ర దర్శనం
శ్రీ అహోబిల స్వామి వారి ఆత్మీయ సంభాషణం
వారిద్దరి సందేశ ఝురులు పొంగి పొరలినాయి
వారి మాటలను మంత్రాలుగా తీసుకున్నారు

సమతా మూర్తి కృతి కర్త దర్శనం కాంక్షించారు
సమరసత భావనల సన్యాసిని వీక్షించనెంచారు
సాంతముగా మాటలు వినాలని తపించినారు
వారి కుటీరం వద్ద భక్తితో గుమికూడినారు

ఆర్తితో ప్రార్థించారు...ఆచార్యులు రమ్మన్నారు
అందరూ వరుసలో వారి సన్నిధికి వెళ్ళినారు
ఆనంద నిలయంలో వేంకటేశుని దర్శించినట్లుగా
చేతులు జోడించి జై శ్రీమన్నారాయణ అన్నారు

అందరి తరఫున ముగ్గురు జీయర్ స్వాముల
సన్నిధికి దానోహం తెలుపుతూ, కృతజ్ఞతలతో...
ప్రేమతో... ప్రార్థనలతో... **బాలచంద్ర**

జై శ్రీమన్నారాయణ









To support abhaya Hunt the Winter, please donate generously:

abhaya Foundation, Axis Bank Ltd - A/c: 910010042902046, IFSC: UTIB0000008







చల్లని చంద్రుడు...వెచ్చటి దుప్పట్ల కోసం లక్ష విరాళం

పూజ్య గురూజీకి హృదయపూర్వక నమస్కారములతో... మీ ఆశీస్సులతో, నా లయన్స్ క్లబ్ సహచరుల సహకారంతో ప్రతి సంవత్సరం శీతాకాలంలో అభయ ద్వారా వందల మంది నిరుపేదలకు ఉచితంగా దుప్పట్లు అందించే సేవను విజయవంతంగా నిర్వహిస్తున్నాను. ఇందుకు మీకు నా ప్రత్యేక కృతజ్ఞతలు.

ఈ సంవత్సరం కూడా 5 0 0 దుప్పట్ల పంపిణీ కోసం అవసరమైన రూ. 1,00,000/- (ఒక లక్ష రూపాయలు) ను పంపిస్తున్నాను. దయతో స్వీకరించి, నా మానస పుత్రిక అయిన ఈ సేవా కార్యక్రమాన్ని దిగ్విజయంగా జరిపించవలసిందిగా ప్రార్థిస్తున్నాను.

అలాగే, నా పెద్ద మనవడు చిరంజీవి చంద్ర ప్రకాశ్ వివాహ సందర్భంగా మీరు రామజన్మభూమి అయోధ్య నుండి ఫోన్ ద్వారా ఆశీర్వదించారు. మా చిన్న మనవడి వివాహం వచ్చే సంవత్సరం జరగనున్నది. మీరు ప్రత్యక్షంగా విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను. ప్రార్థనలతో - **మీ Ln. చంద్ర శేఖర్, నల్గొండ**



Update No 1
4000 Blankets being despatched to 5 States in South India

Come..Let's make a difference to those in need during the winter nights!!

TELANGANA - 1700
KARNATAKA - 1000
ANDHRAPRADESH - 700
TAMILNADU - 200
MAHARASHTRA - 200

The students from abhaya NSPIRA Tailoring Center, HMT Hills, Kukatpally, Hyderabad when returning from abhaya Home on 2nd Oct after receiving the coaching completion certificates... handed over Rs.3,000/- to abhaya Hunt the Winter as a token of gratitude and attitude of serving. Founder while receiving the amount in person wishes and blessed them. - **Team abhaya**



CSR Update Telangana

USTECH SOLUTIONS

అభయ సాధికారత ఉచిత కుట్టు శిక్షణా కేంద్రం, గట్టుప్పల్, నల్గొండ జిల్లా, తెలంగాణ











అభయ ఆధ్వర్యంలో గట్టుప్పల్లో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంలో ప్రస్తుతం మూడో బ్యాచ్ శిక్షణ కొనసాగుతోంది. విద్యార్థినులకు గాగ్రా చోళీ, యూనిఫాం స్కర్ట్, సన్వర్ట్, యూనిఫాం నిక్కర్తో పాటు పది రకాల డిజైన్లలో హ్యాండ్స్ కుట్టడం నేర్పించాను. విద్యార్థినులు కొత్త కొత్త డిజైన్లను నేర్చుకుంటూ తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటున్నారు.

అక్టోబర్ 17న ఇబ్రహీంపట్నంలో జరిగిన కార్యక్రమానికి హాజరయ్యే అవకాశం లభించింది. అక్కడ సూపర్ కాప్స్ విద్యార్థులతో పాటు కూకట్పల్లి నుంచి వచ్చిన రాఖీ మేడమ్ విద్యార్థులను కలుసుకున్నాము. వారు రికార్డులను నిర్వహిస్తున్న విధానం, విద్యార్థులకు అందిస్తున్న మార్గదర్శకత్వం తెలుసుకున్నాము. విద్యార్థులందరూ ఎంతో చక్కగా కలిసిమెలిసి ఉండటం, ఆత్మవిశ్వాసంతో ప్రసంగాలు చేయడం చూసి నాకు చాలా సంతోషంగా, స్ఫూర్తిదాయకంగా అనిపించింది.


అక్టోబర్ 9న మా గట్టుప్పల్ విద్యార్థినులతో కలిసి ఇబ్రహీంపట్నం వెళ్లి, super cops విద్యార్థుల బ్లౌజులు కుట్టేందుకు అవసరమైన కొలతలు తీసుకున్నాము.

అభయలో కుట్టు శిక్షణ పొందడమే కాకుండా, నిజమైన పనిలో తమ నైపుణ్యాలను నిరూపించుకునే అవకాశం లభించడంతో విద్యార్థినులు ఎంతో సంతోషించారు.

బ్లౌజులు కుట్టే క్రమంలో ఏవైనా చిన్న చిన్న పొరపాట్లు జరిగి ఉంటే క్షమించాలని కోరుతున్నాము. వాటి నుంచి పాఠాలు నేర్చుకుని, తదుపరి పనుల్లో అలాంటి పొరపాట్లు పునరావృతం కాకుండా మరింత జాగ్రత్తగా, నాణ్యతతో పని చేస్తామని తెలియజేస్తున్నాము.

ఈ అద్భుతమైన అవకాశాన్ని కల్పించిన US Tech Solutions నిధుల భాగస్వామికి, అభయ ఫౌండేషన్కు ధన్యవాదాలు - **మంచి కంటే పద్మ, టైలరింగ్ ట్రైనర్, గట్టుప్పల్, నల్గొండ జిల్లా**

అభయ సాధికారిక ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం, హెచ్.ఎం.టి. హిల్స్, ప్రగతినగర్, కేపీహెచ్బీ, హైదరాబాద్



ఈ నెలలో విద్యార్థినులకు మోడల్ బ్లౌజులు, ప్రిన్సెస్ కట్ బ్లౌజులు, కటోరీ బ్లౌజులు, బోట్ నెక్, కాలర్ నెక్ వంటి వివిధ రకాల బ్లౌజులు కుట్టడంలో శిక్షణ అందించాము. విద్యార్థినులతో రికార్డులు పూర్తి చేయించడంతో పాటు, రాత పరీక్షలు మరియు ప్రాక్టికల్ పరీక్షలు కూడా నిర్వహించాము. శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఆచరణలో పెట్టేలా వారికి మార్గదర్శకత్వం అందించాము.

అక్టోబర్ 2 – గాంధీ జయంతి వేడుకలు

అక్టోబర్ 2న అభయ ఆనంద నిలయంలో గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో అభయకు చెందిన వివిధ కేంద్రాల విద్యార్థినులు, సూపర్ కాప్స్ విద్యార్థులు, అభయ దాతలు పాల్గొన్నారు. ఇన్ఫ్సిరా సంస్థ డైరెక్టర్లు, కళామందిర్ సీఈఓ, డైరెక్టర్లు, ఇతర దాతలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

ఈ సందర్భంగా విద్యార్థినులు తమకు లభించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, నైపుణ్యాలను నేర్చుకుని, జీవితంలో ఉన్నతంగా ఎదిగి, స్వయంగా తమ కాళ్లపై తాము నిలబడాలని పెద్దలు ప్రోత్సహించారు. అభయ ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు దాతల సహకారంతోనే కొనసాగుతున్నాయని, భవిష్యత్తులో కూడా వారి సహకారం ఇలాగే కొనసాగాలని బాలచంద్ర సార్, కృష్ణవేణి మేడమ్ ఆకాంక్షించారు.

కొంతమంది టైలరింగ్ విద్యార్థినులు, సూపర్ కాప్స్ విద్యార్థులు తమ శిక్షణ అనుభవాలను కవితల రూపంలో, ప్రసంగాల ద్వారా పంచుకున్నారు. వారి మాటల్లో ఆత్మవిశ్వాసం, కృతజ్ఞత, జీవితంలో ఎదగాలనే ఆకాంక్ష స్పష్టంగా కనిపించాయి. వృత్తిపరమైన నైపుణ్యాలతో పాటు జీవన విలువలు, మంచి నడవడిక కూడా నేర్చుకుంటున్నామని వారు తెలియజేయడం ఎంతో ఆనందాన్ని కలిగించింది.

యూట్యూబర్ తల్వార్ తాతగారు కూడా కార్యక్రమానికి విచ్చేసి, బాలచంద్ర సార్తో పాటు టైలరింగ్ విద్యార్థినులు, సూపర్ కాప్స్ విద్యార్థులతో మాట్లాడి, అభయ శిక్షణ కార్యక్రమాలు, సేవా కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు.

అక్టోబర్ 8 – రెండో బ్యాచ్ ముగింపు వేడుక

అక్టోబర్ 8 న మా టైలరింగ్ రెండో బ్యాచ్ ముగింపు కార్యక్రమం నిర్వహించాము. ఈ కార్యక్రమానికి బాలచంద్రసార్, కృష్ణవేణి మేడమ్, కళామందిర్ ప్రతినిధులు, ఇతర పెద్దలు విచ్చేసి విద్యార్థినులను ప్రోత్సహించారు.

విద్యార్థినులు భవిష్యత్తులో స్వయం ఉపాధితో ఎదిగి, ఉన్నతమైన విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కళామందిర్తో అనుబంధాన్ని కొనసాగిస్తూ, అక్కడ జరిగే భజన కార్యక్రమాలు, సేవా కార్యక్రమాల్లో కూడా పాల్గొనాలని సూచించారు.

ఈ సందర్భంగా బాలచంద్రసార్ విద్యార్థినులకు విలువైన సూచనలు అందించారు. ఈ మూడు నెలల శిక్షణలో కుట్టుపనితో పాటు జీవితంలో ఎలా ముందుకు సాగాలి, ఎలా ప్రవర్తించాలి, ఆత్మవిశ్వాసంతో ఎలా జీవించాలి అనే విషయాలను కూడా నేర్చుకున్నారని వివరించారు. ప్రతి విద్యార్థినీ మహారాణిలా ఆత్మగౌరవంతో, ఆనందంగా, స్వతంత్రంగా జీవించాలని ఆకాంక్షించారు.





విద్యార్థినులకు సర్టిఫికెట్లు, టైలరింగ్ కిట్ బాక్సులు, కుట్టు మిషన్లు అందజేశారు. నలుగురు రెగ్యులర్ విద్యార్థినులకు బాలచంద్ర సార్ ఒక్కొక్కరికి ₹1,000 చొప్పున బహుమతిగా అందించారు. ఈ ప్రోత్సాహంతో విద్యార్థినులందరూ ఎంతో సంతోషించారు. అభయ అందించిన అవకాశానికి కృతజ్ఞతగా అరుణ ₹500, జీవిత ₹500, దివ్య ₹500 చొప్పున అభయకు విరాళంగా అందించారు. తమకు లభించిన సహాయాన్ని గుర్తుంచుకుని, తిరిగి సంస్థ సేవలో భాగస్వాములవ్వాలనే వారి భావన ఎంతో స్ఫూర్తిదాయకం.

కృష్ణవేణి మేడమ్ మార్గదర్శకత్వం

కృష్ణవేణి మేడమ్కు నా ప్రత్యేక కృతజ్ఞతలు. నేను విద్యార్థినులకు కొత్త డిజైన్లు, మోడల్ బ్లౌజులు నేర్పించే ప్రతిసారీ మేడమ్ మా కేంద్రానికి వచ్చి, ప్రతి అంశాన్ని ఎంతో ఓర్పుతో, శ్రద్ధగా వివరించేవారు. విద్యార్థినులు మరింత నాణ్యంగా, అందంగా కుట్టేలా ప్రోత్సహించేవారు. వారి మార్గదర్శకత్వం మా శిక్షణకు ఎంతో తోడ్పడింది. నేను గతంలో రెండు మూడు చోట్ల టైలరింగ్ శిక్షణ అందించినప్పటికీ, విద్యార్థినులు తమ కాళ్లపై తాము నిలబడి, స్వయం ఉపాధితో జీవితంలో ఎదిగేలా ఇంతగా ప్రోత్సహించే వాతావరణాన్ని అభయలో చూడటం నాకు ప్రత్యేకమైన అనుభవం. నాకు ఈ గొప్ప అవకాశాన్ని కల్పించిన అభయ ఫౌండేషన్కు, నిధులను అందించిన NSPIRA సంస్థకు హృదయపూర్వక ధన్యవాదాలు. - **రాఖీ శ్రీవత్సవ్, టీచర్, హెచ్. ఎం. టి. హిల్స్, ప్రగతినగర్, హైదరాబాద్.**



NSPIRA®
Management Services Pvt. Ltd.
Enabling the people from strand to stand!!

అభయ సాధికారిత ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం, రామచంద్రపురం, కరీంనగర్ జిల్లా



అభయ ఆధ్వర్యంలో Zurn elkay సంస్థ సామాజిక సేవ బాధ్యత కింద అందించే వనరులతో రామచంద్రాపురం కేంద్రంలో నిర్వహిస్తున్న కుట్టు శిక్షణ తరగతులు విజయవంతంగా కొనసాగుతున్నాయి. ఈ నెలతో శిక్షణ ప్రారంభమై మూడు నెలలు పూర్తవుతున్నాయి. ప్రస్తుతం 41 మంది విద్యార్థినులు శిక్షణ పొందుతున్నారు. ఇప్పటివరకు ఫ్రాక్లు, బ్లౌజులు, వివిధ రకాల దుస్తులు, స్కూల్ యూనిఫాంలు కుట్టడంలో శిక్షణ అందించాము. విద్యార్థినుల నైపుణ్యాలను అంచనా వేయడానికి ఫ్రాక్లు, చిన్న సైజు స్కూల్ యూనిఫాంలు కుట్టించి ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించాము. అక్టోబర్ 24న కూడా పరీక్ష నిర్వహించాము. విద్యార్థినులు ఆసక్తిగా నేర్చుకుంటూ తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటున్నారు.

అక్టోబర్ 10న రామచంద్రాపురం డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి చొప్పరి జయశ్రీ గారి పుట్టినరోజు సందర్భంగా, నేను, సాయితల్లి గారు, కావేరి గారు కలిసి అభయ హోమ్లో అన్నప్రసాదం కోసం చిరు విరాళాన్ని అందించాము. ఈ సేవలో భాగస్వాములయ్యే అవకాశం కల్పించిన అభయ సంస్థకు, సంస్థ పెద్దలకు హృదయపూర్వక ధన్యవాదాలు.

అభయ చేపట్టే సేవా కార్యక్రమాల్లో Hunt the Winter సేవ లో మా వంతు సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నారు.



తదుపరి బ్యాచ్ ప్రారంభించేందుకు రాజన్న సిరిసిల్ల జిల్లా కొదురుపాక గ్రామంలో, పెద్దపల్లి జిల్లా అయితరాజుపల్లిలో విద్యార్థినులు సిద్ధంగా ఉన్నారు.



ప్రస్తుత బ్యాచ్ శిక్షణ పూర్తయిన తర్వాత, కొత్త బ్యాచ్ ప్రారంభించేందుకు అభయ సంస్థ అనుమతిని కోరుతున్నాను.

నా ప్రయాణం – శిక్షణ నుంచి సాధికారత వైపు

నా పేరు శోభన. చిన్నతనంలోనే నాన్నగారిని కోల్పోయిన నేను, అమ్మకు అండగా ఉండాలనే ఉద్దేశంతో కుట్టుపనిపై ఆసక్తి పెంచుకున్నాను. అమ్మగారి దగ్గర కుట్టుపని నేర్చుకున్నాను. నా ఆసక్తిని గమనించిన అమ్మగారు, మా అన్నయ్య డా. భాస్కర్ గారి ప్రోత్సాహంతో టైలరింగ్లో ఐటీఐ శిక్షణ కూడా పొందాను. అప్పటివరకు బ్లౌజులు, లెహంగా జాకెట్లు, ఫ్రాక్లు వంటి కొన్ని రకాల దుస్తులు మాత్రమే కుట్టేదాన్ని. అభయలో శిక్షకురాలిగా చేరిన తర్వాత నా నైపుణ్యాలను మరింత మెరుగుపరుచుకుని, దాదాపు 40 రకాల డిజైన్లు, ప్యాటర్న్లలో శిక్షణ అందించే స్థాయికి ఎదిగాను. నా అనుభవాన్ని ఇతర మహిళల అభివృద్ధికి ఉపయోగించగలుగుతున్నందుకు ఎంతో సంతోషంగా ఉంది.

గతంలో నా ఎదుగుదల గురించి మాత్రమే ఆలోచించిన నేను, ఇప్పుడు మరెంతోమంది మహిళలు కుట్టుపని నేర్చుకుని స్వయం ఉపాధితో ఎదగాలనే ఆశయంతో పనిచేస్తున్నాను. ఈ మార్పుకు అభయ అందించిన అవకాశమే ప్రధాన కారణం.



అభయ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ప్రతి విద్యార్థినికి నాణ్యమైన శిక్షణ అందించి, మరింతమంది మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదిగేందుకు నా వంతు కృషి చేస్తానని హామీ ఇస్తున్నాను. - **ట్రైనర్ శోభన, సమన్వయకర్త అరుణ ప్రభంజన్స్,**

CSR Update Telangana

escientia

Adding Value to ZPHS, Amarachintha

అమరచింత బాలికల పాఠశాలలో నాలుగు అదనపు తరగతి గదుల నిర్మాణం

జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, అమరచింతలో 230 మంది విద్యార్థినులకు మెరుగైన విద్యా వసతులు కల్పించేందుకు నాలుగు అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయి. CSR క్రింద నిధులను అందిస్తున్న Escientia సంస్థ వారికి, అభయ ఫౌండేషన్ సహకారంతో చేపట్టిన ఈ నిర్మాణ పనుల్లో భాగంగా గదుల లోపలి, బయటి గోడలకు సిమెంట్ పూత, టాండూర్ రాతి పలకల ఏర్పాటు, లోపలి లప్పం, బయటి గోడలకు తెలుపు రంగు వేయడం పూర్తయ్యాయి. వంటగది నిర్మాణ పనులు కూడా కొనసాగుతున్నాయి.

ఈ నిర్మాణం పూర్తయితే విద్యార్థినులకు మెరుగైన తరగతి గది సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయి. బాలికల విద్యాభివృద్ధికి సహకరిస్తున్న అభయ సంస్థకి హృదయ పూర్వక కృతజ్ఞతలు. - **శ్రీమతి శారదా మంత్రి, ప్రధానోపాధ్యాయులు, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, అమరచింత.**



CSR Update Telangana

zurn elkay WATER SOLUTIONS

Adding Value to PMSHRI Telanagana Model School







With the generous support of abhaya Foundation, the construction of additional classrooms at PM SHRI Telangana Model School & Junior College, Narayanapur, is progressing steadily. The modular wall panels have been fully erected, joint sealing and taping are 95% complete, door frames and windows are 85% complete, and secondary masonry and chasing have reached 60%. Floor tile laying commenced this month, marking an important milestone in the project.

The school management and staff express their heartfelt gratitude to abhaya Foundation for its continued commitment to strengthening educational infrastructure and creating a better learning environment for students. Together, we are building not just classrooms, but brighter futures.Thanks to abhaya and Zurn Elkay org. - **Principal, PMSHRI Telangana Model School, Narayanpur, Telanagana.**

NGO Update Tamil Nadu

தமிழ்நாட்டின் அபயா சாம்பியன்கள்!

விழுப்புரம் மல்லகம்ப நட்சத்திரங்கள் முதலமைச்சர் கோப்பையில் ஜொலித்தனர்

மாநில அளவில் 300+ பங்கேற்பாளர்களுக்கு எதிராக போட்டியிட்டு, நம் குழந்தைகள் வரலாறு படைத்துள்ளனர்!

பெண்கள் பிரிவில் முதல் 3 இடங்களையும் கைப்பற்றினர்:

முதல் பரிசு: சங்கீதா - ரூ. 1,00,000
இரண்டாம் பரிசு: மனிதர் சென் - ரூ. 75,000
மூன்றாம் பரிசு: எழினி - ரூ. 50,000

மேலும், 1 சிறுவன் வெற்றியாளர்!

விழுப்புரம் மல்லகம்பா பயிற்சி அகாடமியில் பயிற்சி பெற்று, அபயா ரீகல் ரெக்ஸ்நார்ட் CSR நிதியின் தொடர் ஆதரவுடன் இந்த சாதனை.

நமது ஆண்டு விழாவில் நிகழ்ச்சி நடத்திய அதே நட்சத்திரங்கள் தான் இவர்கள்!

நம் சாம்பியன்களுக்கு மனமார்ந்த வாழ்த்துக்கள்! மற்றும் பயிற்சியாளர் சரவணன் மற்றும் ஒருங்கிணைப்பாளர் மணிகண்டன் அவர்களுக்கு சிறப்பு பாராட்டுக்கள். - அபயா குழு



NGO Update
Andhra Pradesh





